
# యూనిట్ 2 — 5. మన చుట్టూ ఉన్న మొక్కలు




సలీమాకు పూలమొక్కలంటే చాలా ఇష్టం. ఇంట్లో రకరకాల పూలచెట్లు పెంచుతున్నది. రోజూ వాటికి నీళ్లు పోస్తుంది. ఎవ్వరు కూడా వీటి ఆకులు, కొమ్మలను తెంపకుండా జాగ్రత్తగా చూసుకుంటుంది.

సలీమా పాఠశాలలో కూడా కొన్ని మొక్కలను దత్తత తీసుకుంది. వాటిని కూడా ఇంట్లో పెంచుకొనే మొక్కలలాగ జాగ్రత్తగా చూసుకుంటుంది. సెలవుల్లో కూడా అప్పుడప్పుడు వెళ్ళి నీళ్ళు పోస్తుంది. ఒకరోజు అఖిల పూలకోసం సలీమా ఇంటికి వచ్చింది.

ఇద్దరూ కలిసి రకరకాల పూలచెట్లను చూశారు. పూలు కోసుకున్నారు.
















అఖిల, సలీమా ఏయే పూలమొక్కల్ని చూసి ఉంటారు?


మీకు తెలిసిన మరికొన్ని పూలమొక్కల పేర్లు రాయండి.

పూలతో అఖిల, సలీమా ఏం చేసి ఉంటారు? పూలను ఇంకా వేటికి, ఎప్పుడెప్పుడు ఉపయోగిస్తారు?




సలీమా వాళ్లఇంట్లో పూలమొక్కలే కాకుండా ఇంకా రకరకాల కూరగాయల మొక్కలు, పండ్లచెట్లు కూడా పెంచుతున్నారు. వాటిని చూడండి.












ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ



మీ ఇంట్లో, మీ మిత్రుల ఇళ్లల్లో పెంచుకునే మొక్కల వివరాలు తెలుసుకొని రాయండి

| మిత్రుని పేరు | ఇంట్లో పెంచుకునే మొక్కల పేర్లు |
|---|---|
| 1. | |
| 2. | |
| 3. | |
| 4. | |
| 5. | |
| 6. | |

ఎక్కువమంది ఇళ్లల్లో పెంచుకుంటున్న మొక్కలేవి?

కొంతమంది ఇళ్లల్లో మాత్రమే పెంచుకుంటున్న మొక్కలేవి?


సాధారణంగా ఇంటిముందర ఖాళీస్థలాల్లో రకరకాల మొక్కలు పెంచుకుంటారు. కొందరి ఇళ్ల ముందర ఖాళీస్థలం ఉండదు. ఇలాంటివాళ్లు ఏయే మొక్కలను, ఎలా పెంచుకుంటారు?

అఖిల, సలీమా ఆడుకుందామని ఆరుబయటకు వెళ్లారు. అక్కడ పిల్లలందరూ మర్రిచెట్టు కింద ఆడుకుంటున్నారు. మర్రిచెట్టుతోపాటు రోడ్డు పక్కన చింత, వేప వంటి చెట్లు కూడా ఉన్నాయి. అఖిల, సలీమా కూడా పిల్లలతో అక్కడే ఆడుకున్నారు.

చెట్లవల్ల మనకు ఎలాంటి ఉపయోగాలు ఉన్నాయి? ఆలోచించండి.



## చెట్లన్నీ ఒకే రకంగా ఉంటాయా?




అఖిల, సలీమా పెరట్లో చెట్ల ఆకులు, కొమ్మలు, మొదళ్లు చూశారు. వాటిలో కొన్ని పొడుగ్గా, కొన్ని పొట్టిగా ఉన్నాయి. కొన్ని చిన్న చిన్న ఆకులతో, కొన్ని పెద్ద పెద్ద ఆకులతో ఉండే చెట్లను చూశారు. వాళ్లు చూసిన వాటిలో చిన్నచిన్న ఆకులతోను, పెద్దపెద్ద ఆకులతోను ఉండే చెట్లు ఏవైె ఉంటాయి? అట్లాగే పెద్దగా ఎత్తుగా ఉండి నీడనిచ్చే చెట్లు ఏవైె ఉంటాయో చెప్పండి. ఇంటిబయట ఎత్తుగా, పొడుగ్గా ఉన్న తాటిచెట్టును చూసి, 'అబ్బో! ఎంత ఎత్తుగా ఉందో!' అంది అఖిల.






© SCERT not to be republished







మనచుట్టూ రకరకాల మొక్కలు, చెట్లు ఉన్నాయి కదా! అవన్నీ ఒకే ఎత్తులో ఉన్నాయా? వీటిలో కొన్ని మీకంటే తక్కువ ఎత్తులో ఉంటాయి. కొన్ని మొక్కలు మీ అంత ఎత్తు ఉంటాయి. మరికొన్ని మీకంటే చాలా ఎత్తుగా ఉంటాయి. మీ గ్రామంలో / వాడలో మొక్కలను, చెట్లను చూడండి. వాటి వివరాలను కింది పట్టికలో రాయండి.

| మీకంటే చిన్నగా ఉండేవి | మీ అంత ఎత్తు ఉండేవి | మీకంటే చాలా ఎత్తుగా ఉండేవి |
|---|---|---|
| | | |


మర్రి, చింత, వేప వంటి చెట్లు చాలా కొమ్మలతో పెద్దగా ఉంటాయి. ఇవి నీడనిస్తాయి. అందుకే రోడ్డుపక్కన ఇలాంటి చెట్లను పెంచుతారు. వీటి ఆకులు, పూలు, కాయలు మనకు ఉపయోగపడతాయి. చెట్ల వల్ల మనకు కలప కూడా వస్తుంది. చెట్లకలపతో ఎన్నో వస్తువులు తయారుచేస్తారు. తాటిచెట్టు చాలా ఎత్తుగా పెరుగుతుంది. దీనికి కొమ్మలు ఉండవు. తాడిచెట్టు ఆకులు పెద్ద పెద్ద మట్టలలాగా ఉంటాయి. తాటిమట్టలను గుడిసెలమీద కప్పడానికి వాడుతారు.


ఇలాగే ఇంకా ఏ ఏ చెట్లవల్ల ఎలాంటి లాభాలు ఉన్నాయో ఆలోచించండి.

©SCERT not to be republished

## మనమెందుకు చెట్లను పెంచుకోవాలి?


అఖిల వాళ్ల ఇంటి పెరట్లో మామిడిచెట్టు ఉంది. మామిడిచెట్టు వల్ల ఏయే లాభాలు ఉన్నాయో తెలుసా? మామిడికాయలతో ఊరగాయ పెట్టుకుంటారు. మామిడిపండ్లు తింటారు. పండుగ రోజుల్లో మామిడిఆకులతో ఇంటికి తోరణాలు కడతారు. చెట్టుకు ఊయల కట్టుకొని ఊగుతారు.








ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ



మామిడి చెట్టు మనకు ఎలా ఉపయోగపడుతుందో తెలుసుకున్నారు కదా! కింది చెట్ల వల్ల మనకు ఏయే ఉపయోగాలు ఉన్నాయో జట్లలో చర్చించండి, రాయండి.



కొబ్బరిచెట్టు



వేపచెట్టు


## మన చుట్టూ పెరగని చెట్లు

మనం రకరకాల పండ్లను తింటాం. ఈ పండ్లచెట్లు కొన్ని మన ప్రాంతంలో ఉంటాయి. మరికొన్ని మన ప్రాంతంలో ఉండవు. అఖిలకు ఆపిల్ పండ్లు అంటే చాలా ఇష్టం. కానీ ఆపిల్ చెట్టును ఆమె ఎప్పుడూ చూడలేదు. అలాగే మీరు చూడని పండ్లచెట్లపేర్లు రాయండి.





| | |
|---|---|
| .................... | .................... |
| .................... | .................... |
| .................... | .................... |
| .................... | .................... |
| .................... | .................... |
| .................... | .................... |






## నీటిమొక్కలు, ఎడారిమొక్కలు

సలీమా, అఖిల స్నేహితురాళ్లతో కలిసి పొలానికి వెళ్లారు. పక్కనే ఉన్న చెరువులో తామరపూలు చూశారు. చేపలు పడుతున్న సోమయ్య వాళ్లకి తామరపూలు కోసి ఇచ్చాడు. ఇంటికి తిరిగి వస్తూ దారిలో అఖిల ఒక మొక్క దగ్గర ఆగింది. "ఈ మొక్క చూడు, తమాషాగా ఉంది. ఆకులు లేవు. చాలా ముళ్లు ఉన్నాయి ఇదేమిటి?" అని సలీమాను అడిగింది. సలీమా ఏం చెప్పి ఉంటుంది? ఊహించండి. కింది చిత్రాలు చూడండి. వీటి గురించి మీకు తెలుసా? ఇవి ఎక్కడ పెరుగుతాయి?



కలువ


తామర


కలబంద


బ్రహ్మజెముడు

కలువ, తామర వంటివి నీటిలో పెరుగుతాయి. వీటిని 'నీటిమొక్కలు' అంటారు. బ్రహ్మజెముడు, నాగజెముడు, కలబంద వంటివి నీరు తక్కువ ఉన్న ప్రాంతాలలోను, ఇసుకలోను పెరుగుతాయి. వీటిని 'ఎడారిమొక్కలు' అంటారు.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ

## కీలకపదాలు

1. చెట్లవల్ల లాభాలు
2. మొక్కల దత్తత
3. ఇంట్లో పెంచుకొనే మొక్కలు
4. ఎడారిమొక్కలు
5. నీటిమొక్కలు
6. ఆరుబయట పెరిగే చెట్లు

## మనం నేర్చుకున్నవి

★ మన ఇళ్లల్లో, చుట్టుపక్కల వివిధ రకాల మొక్కలు పెరుగుతాయి.

★ మన చుట్టూ ఉండే మొక్కలు రకరకాలుగా ఉంటాయి. కొన్ని చాలా ఎత్తుగా పెరుగుతాయి. కొన్ని తక్కువ ఎత్తులో ఉంటాయి. ఇంకొన్ని మరీ చిన్నగా ఉంటాయి.

★ వేపవంటి చెట్లు అనేక కొమ్మలతో పెద్దగా ఉంటాయి. తాటివంటి చెట్లు కొమ్మలు లేకుండా ఎత్తుగా పెరుగుతాయి.


★ చెట్లవల్ల అనేక ఉపయోగాలున్నాయి. చెట్లనుంచి పూలు, పండ్లు, కలప వంటివి లభిస్తాయి.

★ కొన్ని చెట్లు మన పరిసరాలలో పెరగవు. కాని వాటినుంచి లభించే పూలు, పండ్లు వంటి వాటిని మనం చూస్తూంటాం.


★ ఇసుకనేలల్లో బ్రహ్మజెముడు, నాగజెముడు, కలబంద వంటి మొక్కలు పెరుగుతాయి. వీటిని ఎడారిమొక్కలు అంటారు.

© SCERT not to be republished

## ఇవి చేయండి



### విషయావగాహన



1. పూలుపూసే, పండ్లుకాసే చెట్లకు కొన్ని ఉదాహరణలివ్వండి.
2. ఈత, మామిడి చెట్ల మధ్యగల పోలికలు, భేదాలేవి?
3. మల్లె, మందార మొక్కల పోలికలు, భేదాలు చెప్పండి, రాయండి.
4. మీ చుట్టూ పెరగని చెట్లేవి?
5. మర్రిచెట్టుకు, తాటిచెట్టుకు గల భేదాలు పట్టికలో రాయండి.




| | మర్రిచెట్టు | తాటిచెట్టు |
|---|---|---|
| ఎత్తు | | |
| ఆకులు | | |
| కొమ్మలు | | |

6. సీత, లక్ష్మి వాళ్ల ఇళ్లు చూడండి. జవాబులు చెప్పండి.



సీత ఇల్లు




లక్ష్మి ఇల్లు

- మీకు ఎవరి ఇల్లు బాగా నచ్చింది? ఎందుకు?
- సీత వాళ్ల ఇంట్లో ఏమేమి ఉన్నాయి? లక్ష్మి వాళ్ల ఇంట్లో ఏమేమి లేవు?
- లక్ష్మి ఇంటి ముందున్నట్లు ఖాళీ స్థలం ఉంటే మీరేం చేస్తారు?

7. సీత వాళ్ల ఇంట్లో మొక్కలను పెంచుతుంది. ఇల్లంతా పరిశుభ్రంగా ఉంచుతుంది. మరి మీరు ఈ కింది వాటిలో ఏం చేస్తున్నారో '✓' చేయండి.


- ◆ నేను ఇంట్లో మొక్కలను పెంచుతాను. (   )
- ◆ వాటికి రోజూ నీళ్ళు పోస్తాను. (   )
- ◆ కొమ్మలు,ఆకులు తెంపకుండా చూస్తాను. (   )
- ◆ మొక్కల చుట్టూ శుభ్రం చేస్తాను. (   )
- ◆ రాలిన ఆకులను తీసేస్తాను. (   )
- ◆ నేను పాఠశాలలో మొక్కలను దత్తత తీసుకున్నాను. జాగ్రత్తగా పెంచుతున్నాను. (   )

8. ఇంట్లో మొక్కలు ఉండడం అవసరం. ఎందుకనగా ..................




## బొమ్మలు గీయండి. రంగులు వేయండి.

1. కింది బొమ్మలు గీయండి. రంగులు వేయండి.





© SCERT not to be republished



2. మీ ప్రాంతంలో బాగా ఎత్తుగా ఉండే ఒక చెట్టు బొమ్మ గీయండి. దానికి రంగులు వేయండి. దాని గురించి రాయండి.



## సమాచార నైపుణ్యాలు - ప్రాజెక్టు పని

1. మీ చుట్టుపక్కల ఉన్న మొక్కలు/ చెట్లలో ఎన్నింటి పేర్లు మీకు తెలుసు? తెలిసినవాటి పేర్లు రాయండి. తెలియనివాటి పేర్లు తెలుసుకొని రాయండి.

2. మీ చుట్టుపక్కల ఉన్న మొక్కల/చెట్ల పూలు, పండ్లు, నీడ, కలపవచ్చేవాటి పేర్లు రాయండి.

| పూలు పూసేవి | పండ్లకాసేవి | నీడనిచ్చేవి | కలపవచ్చేవి |
|---|---|---|---|
| ..................... | ..................... | ..................... | ..................... |
| ..................... | ..................... | ..................... | ..................... |
| ..................... | ..................... | ..................... | ..................... |



## ప్రశంస

1. ఎవరైనా చెట్లకొమ్మలు విరిస్తే మీకేమనిపిస్తుంది? అప్పుడు మీరేం చేస్తారు?

2. సలీమావాళ్ల బడిలో మొక్కలు చాలా ఉన్నాయి కదా! సెలవురోజుల్లో కూడా నీళ్లు పోస్తుందని. జాగ్రత్తగా చూసుకుంటుందని తెలుసుకున్నారు కదా! అట్లాగే మీరు కూడా మీ బడిలో ఒక మొక్కని నాటండి లేదా దత్తత తీసుకోండి. దానికి రోజూ నీళ్లు పోయండి. నెల తర్వాత ఏం జరిగిందో చెప్పండి.



## ప్రశ్నించడం

1. అఖిల నీటిమొక్కలను గురించి తెలుసుకోవాలని అనుకుంది. ఇందుకోసం చెరువు దగ్గరకు వెళ్లింది. అక్కడ రామయ్యతాతను కలిసింది. నీటిమొక్కలను గురించి ప్రశ్నలు అడిగింది. అఖిల ఏమేమి ప్రశ్నలు అడిగి ఉండవచ్చు. ఆ ప్రశ్నలు రాయండి. రామయ్య తాత ఏం జవాబులు చెప్పి ఉండవచ్చు.



## నేనివి చేయగలనా?



| | |
|---|---|
| 1. మన చుట్టూ ఉండే చెట్లలో బాగా ఎత్తుగా పెరిగేవి, చిన్నగా ఉండేవి ఏవో చెప్పగలను. | ఔను / కాదు |
| 2. చెట్లవల్ల ఉపయోగాలు చెప్పగలను. | ఔను / కాదు |
| 3. నీటిమొక్కలు, ఎడారిమొక్కల గురించి వివరించగలను. | ఔను / కాదు |
| 4. పూలు, మొక్కలు, చెట్ల బొమ్మలు గీసి రంగులు వేయగలను. | ఔను / కాదు |
| 5. మొక్కల గురించి, చెట్ల గురించి ప్రశ్నించగలను. | ఔను / కాదు |

© SCERT not to be republished



